తెలుగు దినపత్రిక

సూర్యోదయ వార్త

ప్రతి అక్షరం ప్రజల కోసం...

తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి: 2 | 17 | మంగళవారం 6.10. 2026 | పేజీలు :4 | వెల: 2



మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్రం సహకరించాలి

- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి
- ఎల్‌బీనగర్-హయత్‌నగర్ రెండు అంతస్తుల ఎత్తైన రహదారి మార్గాన్ని వెంటనే మంజూరు చేయాలని కోరిన మంత్రి
- చింతన్ శివిర్‌లో నితిన్ గడ్కరీతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక భేటీ
- రాష్ట్ర ప్రాజెక్టుల అంశంపై సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

లంచాల వలలో ఇద్దరు అధికారులు

- రూ.10 లక్షల లంచం డిమాండ్
- రూ.5 లక్షలు తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన వైనం
- జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్, డీఎంహెచ్‌వోపై కేసులు



4

సన్నబియ్యం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి



- నిత్యావసర ధరల నియంత్రణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- ధరల పెరుగుదలపై వెంటనే సమీక్ష నిర్వహించాలి
- మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్

డిండికి నీళ్లపై అనిశ్చితి!

ఉత్తమ్‌తో సీఎం రేవంత్ సుదీర్ఘ

హైదరాబాద్ సూర్యోదయ వార్త

డిండి ఎత్తిపోతల పథకానికి ఎక్కడి నుంచి నీళ్లు తరలించాలనే అంశంపై రాష్ట్ర సర్కారులో తీవ్ర అనిశ్చితి నెలకొంది. పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన ఏదుల రిజర్వాయర్ నుంచే డిండి ఎత్తిపోతల పథకానికి సైతం నీటిని తరలించడానికి అనుమతిస్తూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నీటిపారుదల శాఖ జీఓ 10 జారీ చేసింది. ఏదుల రిజర్వాయర్‌లో 436 మీటర్ల నీటిమట్టం నుంచి డిండి ఎత్తిపోతల పథకానికి నీటిని తరలించడానికి పనులు చేపట్టాలని అప్పట్లో సూచించింది. అయితే దీనిపై ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజాప్రతినిధుల నుంచి వ్యతిరేకత వ్యక్తం అయింది.

డిండికి ఏదుల నుంచి కాకుండా నేరుగా శ్రీశైలం జలాశయం నుంచి నీళ్లను తరలించాలని సీఎంపై నేతలు ఒత్తిడి తెచ్చారు. ఈ మేరకు మహబూబ్‌నగర్ జిల్లా నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ ప్రభుత్వానికి తాజాగా ప్రతిపాదనలు పంపగా ఆ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకించినట్లు చర్చ జరుగుతోంది. కాగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు ఎంసీఆర్ హెచ్‌ఆర్డీలోని బోధి పెవిలియన్‌లో మంత్రి ఉత్తమ్‌తో కలిసి ఈ అంశంపై సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. కాగా ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల వివరాలను ముఖ్యమంత్రి కార్యాలయం



వెల్లడించలేదు.

ఏదుల రిజర్వాయర్‌లో కనీసం 437.375 మీటర్ల నీటి మట్టం ఉంటేనే పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా వీరాంజనేయ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు నీటిని తరలించాలని ఆ తర్వాత నిర్ణయించారు. ఏదుల జలాశయ గరిష్ట నీటినిల్వ మట్టం (ఎఫ్‌ఆర్‌ఎల్) 445 మీటర్లు కాగా, గరిష్ట నిల్వ సామర్థ్యం 6.59 టీఎంసీలు. జలాశయంలో 440 మీటర్ల మట్టంతో 4.16 టీఎంసీలు, 437 మీటర్ల మట్టంతో 3.04 టీఎంసీలు, 436 మీటర్ల మట్టంతో 2.72 టీఎంసీల నిల్వలు ఉంటాయి.

డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా ఏదుల రిజర్వాయర్ నుంచి నీటిని తరలించడానికి నిర్మిస్తున్న కాల్వ అడుగు (బెడ్ లెవల్) 21.643 కి.మీ.ల వద్ద 421.45 మీటర్ల మట్టాన్ని కలిగి ఉండగా, తొలి ప్రతిపాదనల ప్రకారం ఏదులలో 436.41 మీటర్ల మట్టం నుంచి నీటిని తరలించాల్సి ఉంది. డిండి ఎత్తిపోతలకు నీటిని తరలించడానికి ఏదుల రిజర్వాయర్‌లో ఉండాల్సిన నీటిమట్టం, డిండి ప్రాజెక్టు కాల్వ లోతు మధ్య 4.9 మీటర్ల వ్యత్యాసం ఉంది. ఈ నేపథ్యంలో డిండి ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని తరలించడానికి ఏదుల రిజర్వాయర్‌లో ఉండాల్సిన కనీస నిల్వ మట్టాన్ని 440 మీటర్లకు పెంచాలని గతంలో ఈఎన్సీ (జనరల్) నేతృత్వంలోని ఓ కమిటీ ప్రభుత్వానికి సిఫారసు చేసింది.

ఏదుల రిజర్వాయర్‌ను 440 మీటర్లకు నింపడానికి కేవలం 2 రోజులే పడుతుందని, దీని వల్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలియజేసింది. ఏదులలో 440 మీటర్ల స్థాయిలో నిల్వలున్నప్పుడే డిండి, పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టులకు నీటిని విడుదల చేయాలని సూచించింది. అప్పట్లో దీనిని ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజా ప్రతినిధులు తీవ్రంగా వ్యతిరేకించారు. గతంలో అనుమతించిన విధంగా 436 మీటర్ల నీటి మట్టం నుంచే నీళ్లను తరలించడానికి కట్టుబడాలని అప్పట్లో డిమాండ్ చేశారు.

శ్రీశైలం జలాశయం నుంచి రోజుకు 2 టీఎంసీల చొప్పున మొత్తం 90 టీఎంసీలను తరలించడానికి పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టును నిర్మిస్తుండగా, రోజుకు 0.5 టీఎంసీల చొప్పున మొత్తం 30 టీఎంసీలను తరలించుకోవడానికి డిండి ఎత్తిపోతల పథకాన్ని చేపట్టారు.

పెండింగ్ దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

- అర్హులైన లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు
- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలపై మంత్రులు జూపల్లి, పొంగులేటి సమీక్ష



జిల్లాలో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల పరిధిలో కొనసాగు తున్న కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, అభివృద్ధి పనుల పురోగతిపై రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం నిర్మల్ కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల పరిధిలోని అంశాలపై కలెక్టర్లు, ఉన్నతాధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.



కాంగ్రెస్ ఓడిపోతే నిందలా?

- ప్రపంచంలోనే అతిపెద్ద, విజయవంతమైన భారత ప్రజాస్వామ్య వ్యవస్థను చూసి కాంగ్రెస్ ఓర్వలేకపోతోంది
- చొరబాటుదారుల ఓట్లను తొలగిస్తుంటే 'ఇండి' కూటమి విష ప్రచారం చేస్తోంది
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు

డిప్యూటీ సీఎం భట్టితో పీసీసీఎఫ్ వినయ్ కుమార్ భేటీ

హైదరాబాద్ సూర్యోదయ వార్త

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను అటవీ దళాల అధిపతి (పీసీసీఎఫ్) వినయ్ కుమార్, ఐఎఫ్ఎస్ సోమవారం ప్రజాభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అటవీశాఖకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. అటవీశాఖలో అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలు, ప్రాజెక్టులకు సంబంధించి జైకా (జీఐసీఏ) ద్వారా రూ.1,240 కోట్ల నిధుల విడుదలకు అనుమతులు, ఫ్రంట్‌లైన్ అటవీ సిబ్బంది కోసం అవసరమైన వాహనాల కొనుగోలు, అలాగే బీడీ ఆకుల పథకానికి సంబంధించిన రూ.138 కోట్ల నిధుల విడుదల తదితర అంశాలను పీసీసీఎఫ్ ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

అదేవిధంగా ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మృతి చెందిన నవీన్ కుటుంబానికి ప్రత్యేక నిధులు అందించే అంశంపై కూడా చర్చించారు. అటవీ అధికారుల భద్రత దృష్ట్యా విధి నిర్వహణలో అవసరమైన ఆయుధాలను అందించే అంశాన్ని కూడా ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అటవీశాఖలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమలు, ఫ్రంట్‌లైన్ సిబ్బందికి అవసరమైన వనరుల కల్పన, సిబ్బంది సంక్షేమం తదితర అంశాలపై ఈ సందర్భంగా చర్చ జరిగింది.



పశ్చిమ హైదరాబాద్ ట్రాఫిక్‌కు శాశ్వత పరిష్కారం

జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్-ఎన్ఎఫ్‌సీఎల్ జంక్షన్ మధ్య 4.3 కి.మీ. ఎలివేటెడ్ కారిడార్

రూ.1,090 కోట్లతో ఆరు వరుసల ద్విముఖ ఉక్కు వంతెన

పశ్చిమ హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీకి శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో ప్రతిపాదించిన 4.3 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్‌ను జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ బి.సంతోష్, ప్రధాన ఇంజినీర్, ఇతర అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల అమలులో రాకపోకలకు అంతరాయం కలగకుండా చేపడుతున్న పునాది తవ్వకాలు, కూడళ్ల అభివృద్ధి పనులను పరిశీలించారు.



- వివరాలు 12 లో..

జాడి సాయి దుర్గ కు అభినందనల వెల్లువ..

మూడు బంగారు పతకాలు కైవసం...



ఏటూరు నాగారం. ములుగు జిల్లా అక్టోబర్ 05(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఏటూరు నాగారానికి చెందిన జాడి సాయి దుర్గ సత్తా చాటింది. లాంగ్ జంప్‌లో ప్రథమ స్థానం. 60 మీటర్ల పరుగులో ప్రథమ స్థానం . 200 మీటర్ల పరుగులోను ప్రథమ స్థానంలో నిలిచి మూడు బంగారు పతకాలను సాధించింది. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సోమవారం మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) మల్లయ్య సాయి దుర్గ ను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని మన ములుగు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు..

రెడ్ క్రాస్ సొసైటీ ములుగు జిల్లా కమిటీ సభ్యుడిగా రవితేజ నియామకం...



ఏటూరు నాగారం. అక్టోబర్. 05

– ములుగు జిల్లా ఏటూరు నాగారానికి చెందిన రవితేజ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ములుగు జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా ఆదివారం నియమితులయ్యారు. ములుగు జిల్లా కలెక్టర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్టు తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ రవితేజకు జిల్లాస్థాయి బాధ్యతలు అప్పగించడంపై ఏటూరునాగారం ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ జిల్లాలో రక్తదాన వైద్య శిబిరాలతో పాటు వివిధ సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటామని రవితేజ తెలిపారు...

ఎన్ సిడి వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి...

పాలంపేట పల్లె దవఖాన వైద్యాధికారి డాక్టర్. భవ్య...



వెంకటాపూర్. ములుగు జిల్లా. అక్టోబర్ 05(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి.)

ఎన్ సి డి (నాన్ -- కమ్యూనికేబుల్ డిసీజెస్) వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని పాలంపేట పల్లె దావకాన వైద్య అధికారి డాక్టర్ భవ్య అన్నారు. సోమవారం స్థానిక ఆరోగ్య ఉప కేంద్రంలో ఆశా కార్యకకరలతో సంక్రమికేతర నిర్వహించారు. ఎన్ సి డి వ్యాధులు. అంటు వ్యాధులు కావనే విషయాన్ని ప్రజలకు వివరించి చైతన్యం కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలోని ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు...

శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయానికి బల్లల విరాళం..

చిట్టి మల్ల సమ్మయ్యకు కమిటీ ధన్యవాదాలు..



మంగపేట, అక్టోబర్ 05 సూర్యోదయ వార్త.)

ములుగు జిల్లా మంగపేట మండలం తిమ్మాంపేట బీసీ కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీకి బిఆర్ఎస్ జిల్లా నాయకులు చిట్టి మల్ల సమ్మయ్య బల్లలను (బెంచీలను) సమర్పించారు. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆయన చేసిన ఈ ఉదార సేవపై ఆలయ కమిటీ సభ్యులు మరియు స్థానిక భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు చిట్టి మల్ల సమ్మయ్యకి, వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఆయన సమాజానికి, ఆలయ అభివృద్ధికి ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేలా భగవంతుడు వారికి పూర్తి శక్తియుతులను, సహకారాన్ని అందించాలని కమిటీ సభ్యులు ఆకాంక్షించారు...

రాత్రి వేళల్లో ఇసుక లారీలతో ఇబ్బందులు.!

- ప్రాణాలు పోతున్న అధికారులకు పట్టింపు లేదా..
- లారీలకు సమయపాలన అంటూ లేదా.
- రోడ్లపై రాత్రి 10 గంటల తర్వాత లారీలకు అనుమతి ఇవ్వాలని అధికారులను కోరుతున్న ప్రజలు





ములుగు. అక్టోబర్ 05(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా కేంద్రంలో రాత్రి వేళల్లో వరుస క్రమంలో ఇసుక లారీలు వేగంగా వెళ్తున్నడంతో ప్రయాణికులు. వాహనదారులు పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు దాటేందుకు సుమారు 10-20 నిమిషాల సమయం వరకు వేచి ఉండాల్సిన పరిస్థితి వస్తుందని స్థానికులు చెబుతున్నారు. తరచు ఇసుక లారీలతో రోడ్లపై ప్రమాదాలు జరుగు తున్న అధికారులకు పట్టింపు లేదా అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇసుక లారీలకు ప్రత్యేకంగా సమయపాలన అంటూ లేదా అని ప్రజలు వాపోతున్నారు. రాత్రి పది గంటల తర్వాత ఇసుక లారీలకు అనుమతిస్తే వందలో 70 శాతం రోడ్డు ప్రమా దాలను అరికట్టవచ్చని ఈ విషయంపై జిల్లా అధికారులు దృష్టి సాధించాలని వాహనదారులు. ప్రయాణికులు. పాదచారులు కోరుతున్నారు. ప్రమా దాల నివారణకు డివైడర్ల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేసి లారీల వేగాన్ని నియంత్రి ంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నాలుగు ఐటీడీఏల ఆదివాసీ మార్చ్‌లు విజయవంతం..!

- ఇక సంస్థాగత బలోపేతమే లక్ష్యం!
- ములుగు జిల్లా అన్ని మండల కమిటీ లు పునర్నిర్మాణం చేసి గ్రామస్థాయి నుంచి తుడుం దెబ్బను మరింత బలోపేతం చేయాలి:
- తుడుం దెబ్బ ములుగు జిల్లా అధ్యక్షులు నల్లె బోయిన లక్ష్మణ్‌రావు..

మంగపేట . ములుగు జిల్లా. అక్టోబర్ 05(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 7 నుంచి సెప్టెంబర్ 30 వరకు నిర్వహించిన నాలుగు ఐటీడీఏ ల ఆదివాసీ మార్చ్‌లు విజయవంతమైన నేపథ్యంలో, ఉద్యమ భవిష్యత్ కార్యాచరణపై కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు..ఈ సమావేశంలో రాష్ట్రంలోని ముఖ్య నాయకులు పాల్గొని, నాలుగు ఐటీడీఏ ల పరిధిలో నిర్వహించిన ఆదివాసీ మార్చ్‌ల విజయంపై సమీక్షించారు. భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ, సంస్థాగత నిర్మాణం, ఆదివాసీ హక్కుల సాధన కోసం చేపట్టాల్సిన తదుపరి కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా అధ్యక్షులు నల్లె బోయిన లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ– నాలుగు ఐ టి డి ఏ ల ఆదివాసీ మార్చ్‌లను విజయవంతం చేయడంలో ఆయా జిల్లాల ఆదివాసీ నాయకులతో సమన్వయం చేసుకుని, స్థానిక సమస్యలను గుర్తించి పెద్ద ఎత్తున ఆదివాసీలను సమీకరించినట్లు తెలిపారు.ప్రతి జిల్లాలో జిల్లా కమిటీలు, మండల కమిటీలు, గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి తుడుం దెబ్బను గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. సంస్థాగత నిర్మాణం బలంగా ఉంటేనే ఆదివాసీల హక్కుల కోసం చేపట్టే భవిష్యత్ ఉద్యమాలను మరింత విజయవంతంగా ముందుకు



తీసుకెళ్లగలమని అన్నారు.నాలుగు ఐటిడిఏ ల పరిధిలో ఆదివాసీలను ఏకం చేసి నిర్వహించిన మార్చ్‌లు ఉద్యమానికి కొత్త ఉత్సాహాన్ని ఇచ్చాయని, ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో హక్కుల సాధన కోసం మరింత ఐక్యంగా, సంఘటితంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు.ఇక ప్రతి గ్రామంలో తుడుం దెబ్బ జెండా.. ప్రతి ఆదివాసీ గొంతులో హక్కుల నినాదం!ములుగు జిల్లా ల లోని అన్ని మండల కమిటీ నిర్మాణాలుగ్రామ స్థాయి కమిటీ లు తుడుందెబ్బ జనరల్ కమిటీ ఆదివాసీ విద్యార్థి సంఘం మహిళలు సంఘం ఆదివాసీ ఉద్యోగుల సంఘం ల మండలకమిటీలు చేయాలని తెలంగాణ రాష్ట్రఅధ్యక్షులు డా మైపతిఅరుణ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు దీన్ని జిల్లా మండల కమిటీలు అనుచరించాలని కోరారు..

ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలతో మమేకమైన ఎస్సై కృష్ణ ప్రసాద్‌కు ఘన వీడ్కోలు

- ఐదు గ్రామ పంచాయతీల ప్రజల ఆత్మీయ వీడ్కోలు..
- సేవలను కొనియాడిన గ్రామస్తులు..
- పోలీసులంటే భయం కాదు... నమ్మకం కలిగించేలా పని చేసిన ఎస్సై. గుర్రం కృష్ణ ప్రసాద్





వాజేడు, ములుగు జిల్లా అక్టోబర్ 05(సూర్యోదయ వార్త)

ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్‌లో గత రెండు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ ఏజెన్సీ ప్రాంత ప్రజలతో ఆత్మీయంగా మెలిగిన ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్కు ఐదు గ్రామ పంచాయతీల ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు.విధి నిర్వహణలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు తరచూ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకో వడంతో పాటు, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అవగాహన కల్పించారని గ్రామస్తులు తెలిపారు. ముఖ్యంగా డ్రగ్స్, గంజాయి, పోక్సో చట్టం తదితర అంశాలపై యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, చెడు మార్గాల్లోకి వెళ్లకుండా ఆప్యాయంగా సూచనలు చేసేవారని పేర్కొన్నారు.ప్రజలతో స్నేహ పూర్వకంగా ఉంటూ, పోలీసులంటే భయం కాకుండా నమ్మకం కలిగించే విధంగా పనిచేసిన ఎస్సై కృష్ణ ప్రసాద్ సేవలను గ్రామస్తులు గుర్తు చేసుకున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో తనదైన శైలిలో ప్రజలకు చేరువై మంచి పేరు సంపాదించుకున్నారని అన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఎస్సై కృష్ణ ప్రసాద్‌ను శాలువాతో సత్కరించి, ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. భవిష్యత్తులో ఆయన సీఐగా పదోన్నతి పొంది మళ్లీ ప్రజలకు సేవలందిం చాలని ఆకాంక్షించారు.ఎస్సై కృష్ణ ప్రసాద్ సేవలను ప్రజలు అభినందిస్తూ, ఆయనకు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో సేవ చేసే అవకాశం రావాలని ఆకాంక్షించారు...

ములుగు జిల్లా సర్పంచుల ఫోరం కార్యదర్శిగా మొగిలిపల్లి రవీందర్

లింగాల గ్రామపంచాయతీ సర్పంచ్. మొగిలిపల్లి రవీందర్‌ని శాలువాతో సన్మానించిన గ్రామ పంచాయతీ సిబ్బంది..





తాడ్వాయి. ములుగు జిల్లా. అక్టోబర్ 05(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా తాడ్వాయి మండలం లింగాల గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్. మొగిలిపల్లి రవీందర్‌కి ములుగు జిల్లా సర్పంచుల ఫోరం కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన సందర్భంగా సోమ వారం లింగాల గ్రామపంచాయతీలో వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు ఘనంగా మొగిలిపల్లి రవీందర్ నీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లింగాల గ్రామపంచాయతీ సర్పంచ్ మొగిలిపల్లి రవీందర్ మాట్లాడుతూ. ములుగు జిల్లా సర్పంచుల ఫోరం కార్యదర్శిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి నా యొక్క హృదయపూర్వక కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మోడెమ్ రాజేష్ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు చెన్నూరు సతీష్ బిపిఎం ఓకే నాగేశ్వరరావు ఓకే కృష్ణ పూణేం సుధాకర్ నారాయణలు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు..

జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలి

- సానుకూలంగా స్పందించిన కలెక్టర్ బోర్కడే హేమంత్ మహాదేవరావ్..
- పూర్తి నివేదిక కోరిన అదనపు కలెక్టర్..

ములుగు. అక్టోబర్ 05(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి.)

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని వెంకటాపూర్ మండల జర్నలిస్టులు ములుగు జిల్లా కలెక్టర్ బోర్క డే హేమంత్ మహాదేవరావు ను కోరారు. సోమవారం ములుగు కలెక్టరేట్ లో కలెక్టర్ ను కలిసి తమ సమస్యలను వివరించారు. గత కొన్ని మీడియా వృత్తిలో కొనసాగుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నామని తెలిపారు. నాలుగేళ్లుగా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామ శివారులోనే రెవిన్యూ భూమిలో గుడిసెలు వేసుకుని ఉంటున్నామని వివరించారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు జర్నలిస్టులు తెలిపారు. జర్నలిస్టుల ఇంటి స్థలాల అంశంపై పూర్తి నివేదిక అందించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ మహేందర్ జి కి కలెక్టర్ సూచించినట్లు పేర్కొన్నారు. సమస్యపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ హేమంత్ మహాదేవరావు తో పాటు అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి కి జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ ను కలిసిన వారిలో భేతి సతీష్ యాదవ్. ఒద్దుల మురళి..



పిల్లలమర్రి శివ. గుణ గంటి హరీష్. మామిడి శెట్టి ధర్మ తేజ. తదితరులు ఉన్నారు..

తెలుగు దినపత్రిక
సూర్యోదయ వార్త
ప్రతి అక్షరం ప్రజల కోసం...



ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దరమే ధ్యేయం...!

- ప్లాస్టిక్ వాడకంపై గుమ్మడిదొడ్డి పంచాయతీలో అవగాహన..
- గుమ్మడిదొడ్డి గ్రామపంచాయతీ పరిధిలో ప్లాస్టిక్ వాడితే చట్టపరమైన చర్యలు..
- గుమ్మడిదొడ్డి గ్రామపంచాయతీ సర్పంచ్.

బోదెబోయిన భరత్ కుమార్..

- వాజేడు. ములుగు జిల్లా. అక్టోబర్ 05(సూర్యోదయ వార్త)

ములుగు జిల్లా వాజేడు మండలం గుమ్మడిదొడ్డి గ్రామ పంచాయతీ పరిధిలో ప్లాస్టిక్ నివారణపై స్థానిక పంచాయతీ సర్పంచ్ బోధెబోయిన భరత్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బోదెబోయిన భరత్ కుమార్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌లి కలిసి ప్రతి ఇంటికి, కిరాణా మరియు ఇతర దుకాణాలకు వెళ్లి ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, పర్యావరణ నష్టంపై ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించారు.పంచాయతీ పరిధిలో ప్లాస్టిక్ వాడితే చట్టపరమైన చర్యలతో పాటు పంచాయతీ నుండి జరిమానాలు విధించబడతాయని సర్పంచ్ భరత్ కుమార్ హెచ్చరించారు. గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తో సహకరించాలని గ్రామపంచాయతీ ప్రజలను కోరారు ..

బొగత జలపాతం వద్ద ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు..

వాజేడు మండలంలో కొనసాగుతున్న వన్య ప్రాణి వారోత్సవాలు...



వాజేడు. ములుగు జిల్లా. అక్టోబర్ 05(సూర్యోదయ వార్త. ప్రతినిధి)

జాతీయ వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా సోమవారం ములుగు జిల్లా వాజేడు మండలం చీకుపల్లి గ్రామం పరిధిలో ఉన్న బొగత జలపాతం పరిసరాల్లో ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. వాజేడు రేంజ్ ఇన్చార్జి. రేంజర్ తో పాటు వాజేడు దూల పురం రేంజ్ సిబ్బంది . కడేకల్ సౌత్ బీట్ వెంకటాపురం డివిజన్ రేంజ్ పరిధిలో శుభ్రత కార్యక్రమం చేపట్టారు. బొగత సందర్శనకు వచ్చే పర్యాటకులు ప్లాస్టిక్ ను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని అటవీ అధికారులు సూచించారు..

కమలాపురంలో వైభవంగా 21వ శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలు..



మంగపేట. అక్టోబర్ 05(సూర్యోదయ వార్త.)

ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో అక్టోబర్ 11 నుండి 21 వరకు 21వ శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా జరగనున్నాయి.అక్టోబర్ 11 (ఆదివారం) ఉదయం 10:00 గంటలకు గణపతి పూజ, కలశస్థాపన, విగ్రహ ప్రతిష్ఠాపనతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి.నవరాత్రులలో రోజుకో రూపంలో (గాయత్రీ, రాజరాజేశ్వరి, బాలాత్రిపురసుందరి, అన్నపూర్ణ, లలిత, సరస్వతి, మహాలక్ష్మి, దుర్గ, మహిషాసురమర్దిని) అమ్మవారు దర్శనమివ్వనున్నారు. ప్రతిరోజూ ఉదయం 9:00, సాయంత్రం 6:00 గంటలకు కుంకుమార్చన పూజలు ఉంటాయి. అక్టోబర్ 20న సాయంత్రం 5:30 గంటలకు శమీపూజ, అక్టోబర్ 21న ఉదయం 11:00 గంటలకు ఉద్వాసన, శోభాయాత్ర, నిమజ్జనంతో ఉత్సవాలు ముగుస్తాయి.ఈ దైవ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ కోరింది. .

కాంగ్రెస్ మూడేండ్లుగా ప్రజలను వంచిస్తోంది: మాజీ మంత్రి సబిత

కాంగ్రెస్ ప్రభుత్వం మూడేండ్లుగా ప్రజలను వంచిస్తోందని, రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. రానున్నది కేసీఆర్ ప్రభుత్వమేనని ఆమె ధీమావ్యక్తం చేశారు. ఆదివారం మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్‌నగర్‌లో మొయినాబాద్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు దారెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఓ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన చేవెళ్ల నియోజకవర్గ ముఖ్య నాయకుల విస్తృత సమావేశంలో ఆమె పాల్గొన్నారు. మొదటగా ఇంద్రారెడ్డి జయంతిని పురస్కరించుకొని ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను గెలుచుకోవడమే లక్ష్యంగా ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలని సూచించారు.

తాత్కాలిక సర్పంచు, ఉపసర్పంచ్ పదవులు కాంగ్రెస్ కైవసం..

తాత్కాలిక సర్పంచ్ గా కోర్స ప్రసాద్.. ఉప సర్పంచ్ గా గోగు నరసింహారావు..

వెంకటాపురం. నూగూరు. అక్టోబర్ 05(సూర్యోదయ వార్త)

ములుగు జిల్లా వెంకటాపురం మండలం సూర వీడు గ్రామపంచాయతీలో తాత్కాలిక సర్పంచ్. ఉప సర్పంచ్ పదవులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. సోమవారం వార్డు సభ్యులతో నిర్వహించిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు బలపరిచిన కోర్స ప్రసాద్ సర్పంచ్ గా. గోగు నరసింహారావు ఉప సర్పంచ్ గా ఎన్నికయ్యారు. గత గ్రామపంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కోర్స మురళి సర్పంచ్ గా ఎన్నికై బాధ్యత స్వీకరించారు. అయితే పంచాయతీ నిధులను నిబంధనలకు విరుద్ధంగా డ్రా చేసి ఆర్థిక అవకతవకలకు పాల్పడినట్లు వచ్చిన ఫిర్యాదులపై జిల్లా అధికారుల విచారణ చేపట్టారు. ములుగు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సర్పంచ్. ఉప సర్పంచ్లను ఆరు నెలల పాటు సస్పెండ్ చేస్తూ సెప్టెంబర్ లో



ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు సోమవారం మండల పరిషత్ అధికారి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సూరవీడు పంచాయతీ కార్యాలయంలో పోలీస్ బందోబస్తు మధ్య తాత్కాలిక సర్పంచ్. ఉప సర్పంచ్. ఎన్నిక నిర్వహించారు. పంచాయతీలో సర్పంచ్ ఉప సర్పంచ్ తో కలసి పదిమంది సభ్యులు ఉండగా ఎన్నికలకు ఎనిమిది మంది వార్డు సభ్యులు హాజరయ్యారు. వీరిలో ఐదుగురు కాంగ్రెస్ పార్టీకి ముగ్గురు బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన వార్డు సభ్యులు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కోర్స ప్రసాద్. సర్పంచ్ గా. గోగు నరసింహారావు ఉప సర్పంచ్ గా ఎంపికైనట్లు ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. సర్పంచ్. ఉప సర్పంచ్ గా ఎన్నికైన వారు బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో గతంలో బాధ్యతలు చేపట్టి సస్పెన్షన్కు గురి కావడంతో కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. వెంకటాపురం ఎస్ఐ. తిరుపతిరావు. శిక్షణ ఎస్ఐ. తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బలగాలతో పంచాయతీ కార్యాలయం వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. సయ్యద్ హుస్సేన్. మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు. చిట్టెం సాయి. మండల ఎస్సీ కాంగ్రెస్ సెల్ అధ్యక్షుడు సాగర్. కాంగ్రెస్ నాయకులు దర్రా రవి సురవీడు పంచాయతీ కాంగ్రెస్ నాయకులు . నూతనంగా ఎన్నికైన తాత్కాలిక సర్పంచ్. ఉప సర్పంచ్ లను పట్టు శాలువాతో సత్కరించి అభినందించారు..

బాలసదనం చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

- మెరుగైన వసతులు కల్పించాలి.
- ములుగు జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు.

ములుగు. అక్టోబర్ 05(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా కేంద్ర పరిధిలో ఉన్న బాలసదనం లోని చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తూ, మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు.సోమవారం జిల్లా కేంద్రం లోని ఆర్ అండ్ బి అతిథి గృహం ఎదురుగా ఉన్న బాలసదనాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. బాలికలకు కల్పిస్తున్న వసతులు, అందిస్తున్న ఆహారం, విద్య, సంరక్షణకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బాలసదనంలో ప్రవేశం పొందే బాలికల పరిస్థితులు, ప్రవేశ ప్రక్రియను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. తల్లిదండ్రులు లేని బాలికలు, తల్లి లేదా తండ్రిని కోల్పోయిన బాలికలతో పాటు కుటుంబ పరిస్థితుల కారణంగా సరైన సంరక్షణ, చదువుకు దూరమవుతున్న బాలికలకు ఆశ్రయం కల్పిస్తున్నట్లు తెలిపారు.బాలికలకు వసతితో పాటు ఉదయం అల్పాహారం, సాయంత్రం చిరుతిండి, రాత్రి భోజనం అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పాఠశాల రోజుల్లో మధ్యాహ్న భోజనం పాఠశాలలోనే తీసుకుంటారని, సెలవు రోజుల్లో బాలసదనంలోనే అందిస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి



వచ్చేందుకు ప్రత్యేకంగా అద్దె వాహనాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బాలికల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా క్రమం తప్పకుండా యోగా నేర్పిస్తున్నట్లు పేర్కొన్నారు.బాలసదనంలో కల్పిస్తున్న వసతులు బాగున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం చిన్నారులకు పౌష్టికాహార లడ్డూలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలసదనంలోని చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తూ, మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు. బాలికల విద్య, ఆరోగ్యం, సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి అవసరాలను గుర్తించి తగిన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.చిన్నారులు ఆత్మవిశ్వాసంతో చదువులో ముందుకు సాగేలా ప్రోత్సహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. బాలసదనంలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తూ, చదువుతో పాటు యోగా, ఆటలు,





ఇతర సృజనాత్మక కార్యక్రమాల్లో పాల్గొనేలా చూడాలని సూచించారు. బాలికలతో తరచూ మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఓంకార్, జిల్లా మిషన్ సమన్వయకర్త రమాదేవి, బాలల సహాయ సమన్వయకర్త నరేష్, బాలసదనం పర్యవేక్షకురాలు శ్యామల, సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారుల భద్రత అవగాహనకై మాట్లాడే బొమ్మ ఆవిష్కరణ.!

- మంచి స్పర్శ, చెడు స్పర్శను సులభంగా వివరించే బొమ్మను పరీక్షించిన
- జిల్లా జడ్జి ఎస్ వి పి -సూర్య చంద్రకళ.

ములుగు. అక్టోబర్ 05(సూర్యోదయ వార్త . ములుగు ప్రతినిధి)

చిన్నారులకు మంచి స్పర్శ, చెడు స్పర్శ మధ్య తేడాను సులభంగా వివరించేందుకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం సమకూర్చిన 'మాట్లాడే బొమ్మ'ను జిల్లా జడ్జి ఎస్ వి పి సూర్య చంద్రకళ పరిశీలించి, ఆవిష్కరించారు. సోమవారం తన కార్యాలయ గదిలో బొమ్మ పనితీరును పరిశీలించారు. బొమ్మ శరీరంలోని నిర్దేశిత భాగాలను తాకినప్పుడు మంచి స్పర్శ, చెడు స్పర్శ గురించి ఎలా వివరిస్తుందో బాలల పరిరక్షణ విభాగం అధికారులు ప్రత్యక్షంగా చూపించారు. చిన్నారులకు అవగాహన కల్పించేందుకు బొమ్మ ఉపయోగకరంగా ఉందని జిల్లా జడ్జి అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులకు తమ భద్రతపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. మాట్లాడే బొమ్మను 52 పాఠశాలల్లో నిర్వహించే అవగాహన కార్యక్రమాల్లో ఉపయోగించాలని సూచించారు. అసౌకర్యం కలిగించే స్పర్శ, వేధింపులు ఎదురైనప్పుడు భయపడకుండా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలియజేసేలా చిన్నారుల్లో ధైర్యాన్ని పెంపొందించాలన్నారు. బాల్యవివాహాల నివారణ, బాలల పరిరక్షణపై



అవగాహన కల్పించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సూచనలు, జిల్లా న్యాయమూర్తి ఆదేశాల మేరకు మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా రెండు మాట్లాడే బొమ్మలను సమకూర్చినట్లు అధికారులు తెలిపారు. వీటిలో ఒకదాన్ని జిల్లా కోర్టుకు అందించనున్నట్లు, మరోదాన్ని బాల రక్ష భవన్‌లో ఉంచనున్నట్లు వివరించారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మరియు జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో పాఠశాలల్లో, ఇతర అవగాహన సదస్సుల్లో ఈ బొమ్మను ఉపయోగించనున్నట్లు అధికారులు తెలిపారు. మంచి స్పర్శ, చెడు స్పర్శతో పాటు లైంగిక వేధింపులు, బాల్యవివాహాల నిర్మూలనపై చిన్నారులకు సులభంగా అర్థమయ్యేలా అవగాహన కల్పించనున్నట్లు అధికారులు





తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కె.చండీశ్వరిదేవి, డి.డబ్ల్యు.ఓ ప్రేమలత, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఓంకార్, పరిరక్షణ అధికారి హరికృష్ణ, సుభాష్ పాల్గొన్నారు...

బంగారు భవిష్యత్తు కోసం యువత శ్రమించాలి

ములుగు జిల్లా ఎస్పీ . సుధీర్ రామ్నాథ్ కేకన్

ములుగు. అక్టోబర్ 05(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని. భవిష్యత్తు కోసం యువత శ్రమించాలని ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేక న్ అన్నారు. పోలీసు ఉద్యోగం కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శిక్షణా తరగతులను ఎస్పీ పరిశీలించారు. అభ్యర్థులకు మెటీరియల్ అందజేశారు. శిక్షణ తరగతులను ఫిలిమ్స్ వరకే కాకుండా మెన్స్ పరీక్షలు దాకా కొనసాగిస్తామని చెప్పారు. ఉచితంగా భోజనం వసతి శిక్షణ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రవీందర్. సిఐ. ఎస్సైలు పాల్గొన్నారు



గిరిజన దర్బార్‌లో ప్రజల సమస్యలు విన్న ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో

- 30 దరఖాస్తుల స్వీకరణ.. పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు..
- ప్రతి వినతిపై నిబంధనల మేరకు త్వరితగతిన చర్యలు చేపట్టాలి..



ఏటూరునాగారం ములుగు జిల్లా అక్టోబర్ 05: (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

– ఏటూరునాగారం ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించి, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గిరిజన దర్బార్‌లో మొత్తం 30 దరఖాస్తులు అందాయి. ఇందిరా జలప్రభకు 8, ప్రాంతీయ సమన్వయ అధికారి మహబూబాబాద్‌కు 6, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగానికి 6, అటవీ హక్కుల గుర్తింపు చట్టానికి సంబంధించి 3 దరఖాస్తులు వచ్చాయి. వీటితో పాటు ప్రత్యేక ఉప కలెక్టర్, గిరిజన సంక్షేమం, తహసీల్దార్, ఎస్సీ కార్పొరేషన్, సామాజిక ఆరోగ్య కేంద్రం తదితర విభాగాలకు సంబంధించిన వినతులు అందాయి. రోడ్లు, భవన నిర్మాణాలు, పైప్‌లైన్ పనులు, ఉద్యోగం, డిప్యూటేషన్, కారుణ్య నియామకం తదితర సమస్యలను ప్రజలు పీఓ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే శ్రీ ఆంజనేయ ట్రైబల్ ఇసుక క్వారీ సహకార సంఘంలో సుమారు 40 మంది సభ్యులను అన్యాయంగా తొలగించారనే ఫిర్యాదుపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలంటూ వచ్చిన వినతిని జిల్లా సహకార అధికారికి పంపించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని పీఓ లెనిన్ వత్సల్ టోప్పో అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు జనార్ధన్, సహాయ ప్రాజెక్టు అధికారి ప్రతాప్, కార్యనిర్వాహక ఇంజనీర్ ప్రవీణ్, పరిపాలన అధికారి అనిల్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు..

ఏజెన్సీ ప్రజలకు న్యాయం దూరం చేయొద్దు..

- ములుగు జిల్లాకు మంజూరైన కోర్టును ఏటూరునాగారంలో ఏర్పాటు చేయాలి..
- 60--120 కి.మీ. ప్రయాణానికి స్వస్తి పలకాలి.
- ఏజెన్సీ ప్రజలకు న్యాయాన్ని చేరువ చేయాలి!
- ఆదివాసీ విద్యార్థి సంఘం డిమాండ్..





ములుగు, అక్టోబర్ 05: (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లాకు జి.ఓ.ఎం.ఎస్. నం.59 ద్వారా మంజూరైన నూతన అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి--కమ్--అడిషనల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టును ఏటూరునాగారం మండల కేంద్రంలోనే ఏర్పాటు చేయాలని ఆదివాసీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్నబెల్లి గణేష్, ములుగు జిల్లా అధ్యక్షులు దబ్బకట్ల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం 2026 సెప్టెంబర్ 24న జి.ఓ.ఎం.ఎస్. నం.59 ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 200 నూతన అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి--కమ్--అడిషనల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టులను మంజూరు చేసిందని వారు తెలిపారు. అందులో భాగంగా ములుగు జిల్లాకు ఒక నూతన కోర్టు మంజూరైందని, ఈ కోర్టును ఏటూరునాగారంలో ఏర్పాటు చేయడం ద్వారా ఏజెన్సీ ప్రాంత ప్రజలకు న్యాయ సేవలు మరింత చేరువవుతాయని పేర్కొన్నారు. ములుగు జిల్లాలోని ఏటూరునాగారం, తాడ్వాయి, మంగపేట, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం మండలాలకు చెందిన అనేక గ్రామాలు మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాంతాల ప్రజలు ప్రస్తుతం వివిధ న్యాయపరమైన అవసరాల కోసం ములుగు జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వస్తోందని, కొన్ని ప్రాంతాల నుంచి 60 నుంచి 120 కిలోమీటర్ల వరకు ప్రయాణించాల్సిన పరిస్థితి ఉందని పేర్కొన్నారు. దీంతో పేదలు, గిరిజనులు, మహిళలు, వృద్ధులు, సాక్షులు, కూలీలు మరియు మారుమూల గ్రామాల ప్రజలు కోర్టు హాజరు కోసం ప్రయాణ ఖర్చులు భరించడంతో పాటు రోజంతా సమయం కోల్పోతున్నారని తెలిపారు. ఒక కేసు విచారణ కోసం పలుమార్లు జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి రావడం వల్ల ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఏటూరునాగారం ఆరు మండలాలకు భౌగోళికంగా అనుకూలమైన కేంద్ర ప్రాంతం కావడంతో నూతన కోర్టు ఏర్పాటుకు అనువైన ప్రదేశమని కోర్నబెల్లి గణేష్, దబ్బకట్ల శ్రీకాంత్ తెలిపారు. ఇక్కడ కోర్టు ఏర్పాటు చేస్తే ఆరు మండలాల ప్రజలకు న్యాయ సేవలు తక్కువ దూరంలో, తక్కువ ఖర్చుతో అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. అదేవిధంగా కేసులకు సంబంధించిన సాక్షులు, పోలీసు అధికారులు, దర్యాప్తు సిబ్బంది, న్యాయవాదులు కోర్టు వ్యవహారాలకు హాజరు కావడం కూడా సులభతరం అవుతుందని తెలిపారు. దీనివల్ల ప్రజల సమయం, ప్రభుత్వ సిబ్బంది సమయం ఆదా కావడంతో పాటు న్యాయ వ్యవస్థ మరియు పోలీసు వ్యవస్థ మధ్య సమన్వయం మరింత మెరుగుపడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు న్యాయ సేవలు అందుబాటులో ఉండటం కూడా ప్రభుత్వ బాధ్యతలో భాగమేనని, నూతన కోర్టుల ఏర్పాటులో ప్రజల ప్రయాణ దూరం, భౌగోళిక పరిస్థితులు, మారుమూల ప్రాంతాల అవసరాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. ములుగు జిల్లాకు ఒకే నూతన కోర్టు మంజూరైన నేపథ్యంలో దాన్ని ఏటూరునాగారంలో ఏర్పాటు చేస్తే మొత్తం ఏజెన్సీ ప్రాంత ప్రజలకు గణనీయమైన ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రయాణ భారాన్ని తగ్గించి, న్యాయ సేవలను ప్రజల వద్దకే తీసుకురావడానికి ఇది దోహదపడుతుందని అన్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం, న్యాయశాఖ ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులు ఈ అంశాన్ని ప్రజా ప్రయోజన దృష్టితో పరిశీలించి, జి.ఓ.ఎం.ఎస్. నం.59 ద్వారా ములుగు జిల్లాకు మంజూరైన నూతన కోర్టును ఏటూరునాగారం మండల కేంద్రంలోనే ఏర్పాటు చేయడానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదివాసీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్నబెల్లి గణేష్, ములుగు జిల్లా అధ్యక్షులు దబ్బకట్ల శ్రీకాంత్ డిమాండ్ చేశారు...

ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలి..

- రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తరించాలి.
- సేవాభావంతో ప్రజలకు చేరువ కావాలి.
- ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.

ములుగు. అక్టోబర్ 05(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి .)

ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ, మానవతా సేవలకు రెడ్ క్రాస్ సంస్థ చిరునామాగా నిలవాలని జిల్లా కలెక్టర్,రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు బోర్ఖడే హేమంత్ సహదేవరావు సూచించారు. సేవాభావంతో ప్రజలకు చేరువై, జిల్లాలో రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తరించాలని అన్నారు.భారతీయ రెడ్ క్రాస్ సొసైటీ ములుగు జిల్లా శాఖకు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు సోమవారం జిల్లా కలెక్టర్‌ను ఆయన కార్యాలయ గదిలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన సేవా కార్యక్రమాలపై వారితో చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మానవతా దృక్పథంతో రెడ్ క్రాస్ కార్యకలాపాలను మరింత క్రియాశీలకంగా నిర్వహించాలని సూచించారు. సహాయం అవసరమైన వారిని గుర్తించి, వారికి సకాలంలో సేవలు అందించేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేస్తూ, స్వచ్ఛంద సేవకులను భాగస్వాములను చేసి సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని





పేర్కొన్నారు.స్వచ్ఛంద రక్తదాన శిబిరాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. రక్తదానం ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించి, యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చేలా ప్రోత్సహించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి సకాలంలో అందేలా సంబంధిత వైద్య సంస్థలతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు.విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే సేవాభావం, సామాజిక బాధ్యతను పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆరోగ్యం, పరిశుభ్రత, ప్రథమ చికిత్సపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులను సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని పేర్కొన్నారు.విపత్తులు, ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు తక్షణ సహాయం అందించేందుకు స్వచ్ఛంద సేవకులను సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ సహాయక కార్యక్రమాల్లో నూతన కమిటీ సమష్టిగా కృషి

చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ అల్లం అప్పయ్య, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీనివాస్, కోశాధికారి శిరుప సతీష్ కుమార్, రాష్ట్ర పాలకమండలి సభ్యుడు కొత్తపల్లి ప్రసాదరావు, నూతన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...


వెంకటాపూరం ఇసుక క్వారీ సొసైటీ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలి

- సోలం చంటి బాబు.
- 40 మంది సభ్యుల తొలగింపుపై నిష్పక్షపాత విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలి..
- ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు లేవు..
- మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓ తక్షణమే స్పందించాలి...

వెంకటాపూరం (నూగూరు), అక్టోబర్ 05:(సూర్యోదయ వార్త)

– ములుగు జిల్లా వెంకటాపూరం మండలం వీరభద్రవరం గ్రామానికి చెందిన శ్రీ ఆంజనేయ ట్రైబల్ ఇసుక క్వారీ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ వ్యవహారాలపై సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ఆదివాసీ నాయకుడు సోలం చంటిబాబు డిమాండ్ చేశారు. సొసైటీలో సుమారు 40 మంది సభ్యులను నిబంధనలకు విరుద్ధంగా సభ్యత్వం నుంచి తొలగించారంటూ బాధిత సభ్యులు చేసిన ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు. ఈ మేరకు సోలం చంటిబాబు ఆధ్వర్యంలో బాధిత సభ్యులు ఐటీడీఏ పీఓకు వినతిపత్రం సమర్పించారు. సభ్యులను తొలగించే ముందు సరైన నోటీసులు ఇచ్చారా? వారి వివరణ తీసుకున్నారా? తమ వాదన వినిపించుకునే అవకాశం కల్పించారా? సభ్యత్వ తొలగింపుపై సొసైటీ సమావేశంలో నిబంధనల ప్రకారం తీర్మానం జరిగిందా? వంటి అంశాలపై పూర్తి స్థాయి విచారణ జరపాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. సొసైటీ సమావేశాలకు సంబంధించిన నోటీసులు, మినిట్స్, తీర్మానాలు, సభ్యత్వ తొలగింపుకు సంబంధించిన రికార్డులు, ఆర్థిక లావాదేవీలు, క్వారీ నిర్వహణకు సంబంధించిన పత్రాలు తదితర రికార్డులను అధికారులు స్వాధీనం చేసుకుని పరిశీలించాలని డిమాండ్ చేశారు. సభ్యత్వం నుంచి 40 మందిని తొలగించడానికి గల కారణాలను అధికారికంగా వెల్లడించడంతో పాటు, తొలగింపు ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా జరిగిందా లేదా అనే విషయాన్ని స్పష్టంగా తేల్చాలని కోరారు. సొసైటీ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలోనే పెద్ద సంఖ్యలో సభ్యులను తొలగించడం వెనుక ఏదైనా ఉద్దేశం ఉందా? అనే అనుమానాలు బాధిత సభ్యుల్లో ఉన్నాయని సోలం





చంటిబాబు తెలిపారు. అయితే దీనిపై తుది నిర్ణయానికి రావడానికి ముందు అధికారులు అన్ని రికార్డులను పరిశీలించి, సంబంధిత సభ్యులు, సొసైటీ ప్రతినిధుల వాదనలు విని నిష్పక్షపాతంగా విచారణ జరపాలని కోరారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు తమ సమస్యపై స్పష్టమైన చర్యలు తీసుకోలేదని బాధిత సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఫిర్యాదులు ఇచ్చినా విచారణ ఎప్పుడు ప్రారంభిస్తారు? బాధిత సభ్యుల వాదన ఎప్పుడు వింటారు? సభ్యత్వ తొలగింపుకు సంబంధించిన రికార్డులను ఎప్పుడు పరిశీలిస్తారు? అనే ప్రశ్నలకు అధికారులు సమాధానం ఇవ్వాలని వారు కోరారు. గిరిజనుల జీవనోపాధికి, హక్కులకు సంబంధించిన సొసైటీల నిర్వహణలో పారదర్శకత అత్యంత కీలకమని సోలం చంటిబాబు పేర్కొన్నారు. సొసైటీ కార్యకలాపాల్లో అక్రమాలు లేదా నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు విచారణలో తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, అదే సమయంలో నిబంధనలకు విరుద్ధంగా సభ్యత్వం తొలగించినట్లు తేలితే బాధితుల సభ్యత్వాన్ని పునరుద్ధరించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ములుగు జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో ఈ వ్యవహారాన్ని ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకుని సంబంధిత అధికారులతో నిష్పక్షపాత విచారణ జరిపించాలని సోలం చంటిబాబు విజ్ఞప్తి చేశారు. విచారణకు కాలపరిమితి నిర్ణయించి, ఫిర్యాదుదారులకు విచారణ పురోగతిని తెలియజేయాలని కోరారు. అధికారులు కేవలం ఫిర్యాదును స్వీకరించి వదిలేయకుండా సొసైటీ రికార్డుల పూర్తి పరిశీలన, సభ్యుల వాంగ్మూలాల నమోదు, తొలగింపు ప్రక్రియపై నిబంధనల పరిశీలన, ఆర్థిక లావాదేవీల పరిశీలన చేపట్టాలని డిమాండ్ చేశారు. విచారణలో తప్పు ఎవరిదైనా తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, బాధిత సభ్యులకు న్యాయం జరిగేలా తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. 40 మంది సభ్యుల సమస్యను ఇకపై పెండింగ్‌లో ఉంచకుండా తక్షణమే విచారణ చేపట్టి, వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని సోలం చంటిబాబు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెల్లం నాగరాజు, పి.ప్రశాంత్, పూనెం వెంకటి, వాసం లక్ష్మి, కొర్స అంజలి, కాక చంద్రమ్మ, పోడెం ఆదిలక్ష్మి పాయం నాగలక్ష్మి, చీడం ఈశ్వరి, పెద్దల గంగా తదితరులు పాల్గొన్నారు...

విప్రో సర్కిల్‌కు మన్మోహన్ సింగ్ సర్కిల్‌గా మార్పు

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలో పలు కీలక అభివృద్ధి పనులకు పరిపాలనా అనుమతులు, ప్రభుత్వానికి సిఫార్సులు చేసేందుకు నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో దుర్గం చెరువు సమగ్ర అభివృద్ధి, నాలాల నిర్మాణం, చెరువుల పునరుజ్జీవనం, రహదారుల నిర్మాణం తదితర అంశాలు ఉన్నాయి. ముఖ్యంగా దుర్గం చెరువు సరస్సు పరివాహక ప్రాంతాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి పునరుజ్జీవింపజేసేందుకు 'దుర్గం చెరువు లేక్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కంపెనీ డీసీడీసీ)' పేరుతో ప్రత్యేక ప్రయోజన సంస్థ (ఎస్పీవీ) ఏర్పాటు ప్రతిపాదనకు ఆమోదం లభించింది.

దుర్గం చెరువు పరిధిలో సుమారు 140 ఎకరాలను గుర్తించినట్లు ప్రతిపాదనలో పేర్కొన్నారు. ఈ ప్రాంతాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వ అనుమతి కోరుతూ సిఫార్సు చేయనున్నారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్/గచ్చిబౌలి ప్రాంతంలోని విప్రో సర్కిల్ సమీపంలో హెచ్‌ఎండీఏ ఆధ్వర్యంలో 2.97 ఎకరాల్లో 'డాక్టర్ మన్మోహన్ సింగ్ మెమోరియల్ పార్క్'ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం ఉన్న 'విప్రో సర్కిల్'ను 'డాక్టర్ మన్మోహన్ సింగ్ సర్కిల్'గా మార్చేందుకు సమావేశం ఆమోదించింది.

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కార్పొరేషన్ మీటింగ్ ప్రత్యేక అధికారి జయేష్ రంజన్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. సమావేశంలో సీఎంసీ కమిషనర్‌తో పాటు



సంబంధిత శాఖల అధిపతులు పాల్గొన్నారు. సమావేశంలో మున్సిపల్ మౌలిక వసతులు, రహదారులు, చెరువుల అభివృద్ధి, పౌర సేవలు తదితర అంశాలకు సంబంధించిన పలు ప్రతిపాదనలను పరిశీలించి ఆమోదించారు. అంతకుముందు జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో పలు నిర్ణయాలు చేశారు. ఆమోదించిన అంశాలు..రూ.5.95కోట్లతో ట్రెండ్జ్ జూనియర్ నుంచి వైష్ణవి ప్రైడ్ అపార్ట్‌మెంట్ వరకు ఇప్పటికే ఉన్న బాక్స్ డ్రెయిన్‌కు అనుసంధానిస్తూ మిగిలిన భాగంలో బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికి పరిపాలనా అనుమతికి ఆమోదం లభించింది. రూ.518కోట్లతో గాజులరామారం వార్డు నంబర్ 278లో ఆక్సిజన్ పార్క్ పక్కన లాల్‌సాబ్‌గూడ రోడ్డులోని సర్వే నంబర్ 12లో ఉన్న ఓపెన్ స్పేస్‌లో కొత్త సర్కిల్ కార్యాలయ భవనం నిర్మించేందుకు ప్రతిపాదనను సమావేశం ఆమోదించింది.

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి వచ్చిన అదనపు చెత్త సేకరణ ప్రాంతాలను పునర్వ్యవస్థీకరణలో భాగంగా అప్పగించే అంశానికి కూడా ఆమోదం లభించింది. జీడిమెట్ల నిర్మాణ, కూల్చివేత వ్యర్థాల (సీ అండ్ డీ) ప్రాసెసింగ్ ప్లాంట్‌కు సంబంధించి హెచ్‌సీడీబ్ల్యూఐఎల్ తో కుదిరిన కన్సెషన్ ఒప్పందం గడువు ముగిసే వరకు సప్లిమెంటరీ ఒప్పందం చేసుకోవడం, అవసరమైన అనుమతులు, ఉత్తరప్రత్యుత్తరాలు, ఇతర చర్యలు చేపట్టేందుకు సీఎంసీ కమిషనర్‌కు అధికారం కల్పించాలని సమావేశం నిర్ణయించింది. అమీన్‌పూర్ నుంచి లాల్‌బాయి కాలనీ వరకు బీటీ రోడ్డు నిర్మాణ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. టీయూఎఫ్ఐడీసీ రుణ సహాయంతో చేపట్టే ఈ పనులు గతంలో అమీన్‌పూర్, బొల్లారం మున్సిపాలిటీలకు సంబంధించినవి. ప్రస్తుతం ఈ ప్రాంతాలు సీఎంసీ పరిధిలోకి వచ్చాయి. నిధుల లభ్యత, నిబంధనలు, ఆర్థిక విధానాలకు లోబడి పనులు చేపట్టాలని నిర్ణయించారు. చింతల్‌కుంట చెరువు పునరుజ్జీవనం, అభివృద్ధి పనులకు ప్రభుత్వానికి సీఎంసీ కార్పొరేషన్ ద్వారా సిఫార్సు చేయాలని నిర్ణయించారు. ఇందులో పూడికతీత, కట్టల రక్షణ, నీటి నాణ్యత పునరుద్ధరణతో పాటు బహదూర్‌పల్లిలోని శు రక్షా మెడోస్ కాలనీ మీదుగా నర్లకుంట చెరువుకు బాక్స్ డ్రెయిన్ నిర్మాణం ఉన్నాయి. ఈ పనులకు అంచనా వ్యయం రూ.215.90 కోట్లుగా నిర్ణయించారు.